www.aksharadarbar.com
గురువారం 07, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :34 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

పారదర్శకంగా పనిచేద్దాం

- శాసన సభ తరహాలో పార్లమెంట్ ఎన్నికలు..
- శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా నిఘా పెట్టాలి..
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

4

హర హర మహా దేవా..

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి. గురువారం ఉదయం నుంచి భక్తులు ఆలయానికి వెళ్లి దర్శించుకోనున్నారు. ఈ మేరకు దేవాదాయ శాఖ అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వరంగల్ జంట నగరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

వరంగల్ బరిలో ఎవరు?

బీజేపీ టిక్కెట్ కోసం ఆశావహుల ముమ్మర ప్రయత్నం

- అప్పటికప్పుడు పార్టీలో చేరిన వారికి
- టిక్కెట్ కేటాయించడంపై వ్యతిరేకత..
- సెకండ్ లిస్ట్‌పై ఆచీతూచి అడుగులు..
- వరంగల్ పార్లమెంట్ స్థానంపై పీటముడి
- ఆశావహులంతా ఢిల్లీలో మకాం..
- టిక్కెట్ల కేటాయింపు సర్వత్రా ఉత్కంఠ..

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆయా పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యాయి. ఇప్పటికే బీజేపీ రాష్ట్రంలో తొమ్మిది మందితో కూడిన జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాపై ఆ పార్టీలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇతర పార్టీల నుంచి వచ్చినవా రికి టిక్కెట్ కేటాయించడంపై ఆ పార్టీలో ఓ వర్గం నేతలు గుర్రుగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయం ప్రధాని నరేంద్రమోదీ దృష్టికి కూడా వెళ్లడంతో అభ్యర్థుల ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఈ

2

నేపథ్యంలో సెకండ్ లిస్ట్ ఎంపికపై బీజేపీ అధిష్ఠానం ఆచీతూచి వ్యవహరిస్తున్నది. దేశవ్యాప్తంగా 400 స్థానాల్లో విజయబావుటా ఎగురవేయాలని చూస్తున్న బీజేపీ.. అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తున్నది. ఇందులో భాగంగా వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎవరు బరిలో దిగుతారోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఆశావహులంతా ఢిల్లీలో మకాం వేసి టిక్కెట్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

- ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ రవీందర్ రావు
- మానుకోటలో మహిళా దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, కలెక్టర్

4

ఆర్ఐ... మరీ ముదురు!

ఇటీవలే బదిలీపై ఓ కొత్త మండలంలో అడుగు

రెవెన్యూ శాఖలో వివిధ మండలాల్లో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు కొందరు తమ దారి రహదారి అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. అసలే వీరు స్థానికంగా ఉండటం లేదు. కొలువు ఒకచోట నెలవు మరోచోట. వరంగల్ నగరంతో పాటు ఇతర పట్టణాల నుంచి తాము పని చేసే మండలాలకు వచ్చి వచ్చి వెళ్తున్నారు. సెలవు రోజుల్లో ఎలాగూ స్థానికులకు అందుబాటులో ఉండరు. పని దినాల్లో అయినా ఆఫీస్ టైం ప్రకారం వస్తారా అంటే అదీ లేదు. ఆయా మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆర్ ఐ కోసం జనం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వస్తున్నారా? లేదా? అని తెలుసుకుందామని ఫోన్ కాల్ చేస్తే లిఫ్ట్ చేయరని ప్రజలు వాపోతున్నారు. తహశీల్దార్ తో పాటు ఇతర అధికారులైనా పని దినాల్లో అందుబాటులో ఉంటారు గాని ఆర్ ఐలు దొరకరు అని చెపుతున్నారు. ఆర్ ఐలు మాత్రం తాము మండలానికి వచ్చినప్పుడే ప్రజలకు సర్వీస్ ఇస్తామనే రీతిలో నడుచుకుంటున్నారు. కొందరు ఆర్ ఐలు షికారుకు వచ్చినట్టు కార్లలో వచ్చి అప్పటికే తమతో టచ్ లో ఉన్నవారి పని చేసి తిరిగి వెళుతున్నారని, తహశీల్దార్ కార్యాలయం వద్ద వేచి ఉన్న తాము చివరకు నిరాశతో ఇంటికి వెళ్లి పోవాల్సి వస్తుందని జనం ఇటీవలి కాలంగా ప్రజా ప్రతినిధుల దృష్టికి తెస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ వంటి జిల్లాల్లో ఈ పరిస్థితి నెలకొంది. - అక్షర దర్బార్, నిఘా విభాగం



- కొలువు ఒక చోట నెలవు మరో చోట
- పని దినాల్లో ఆయన ఎప్పుడు మండలానికి వస్తారో తెలియని పరిస్థితి
- తీరా వచ్చాక ముడుపులు ముడితేనే వెరిఫికేషన్
- డబ్బు సమర్పించిన వారికే ధ్రువీకరణ పత్రాలు
- భూపాలపల్లి జిల్లాలో మరికొందరు ఆర్ఐలదీ ఇదే తీరు

2

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

వరంగల్ బీజేపీ బరిలో

ఎవరు?

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి :

- తొలి జాబితా ప్రకటనపై అంతర్గత పోరు!
- అప్పటికప్పుడు పార్టీలో చేరిన వారికి టిక్కెట్ కేటాయించడంపై వ్యతిరేకత..
- సెకండ్ లిస్టుపై ఆచీతూచి అడుగులు..
- వరంగల్ పార్లమెంట్ స్థానంపై పీటముడి
- ఆశావహులంతా ఢిల్లీలో మకాం..
- టిక్కెట్ల కేటాయింపు సర్వత్రా ఉత్కంఠ..

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆయా పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యాయి. ఇప్పటికే బీజేపీ రాష్ట్రంలో తొమ్మిది మందితో కూడిన జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాపై ఆ పార్టీలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి టిక్కెట్ కేటాయించడంపై ఆ పార్టీలో ఓ వర్గం నేతలు గుర్రుగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయం ప్రధాని నరేంద్రమోదీ దృష్టికి కూడా వెళ్లడంతో అభ్యర్థుల ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో సెకండ్ లిస్ట్ ఎంపికపై బీజేపీ అధిష్ఠానం ఆచీతూచి వ్యవహరిస్తున్నది. దేశవ్యాప్తంగా 400 స్థానాల్లో విజయ బావుటా ఎగురవేయాలని చూస్తున్న బీజేపీ.. అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తున్నది. ఇందులో భాగంగా వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎవరు బరిలో దిగుతారోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఆశావహులంతా ఢిల్లీలో మకాం వేసి టిక్కెట్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

అరూరికి చేజారిన అవకాశం..

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ బీజేపీలో చేరి వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బరిలో దిగుతారని ప్రచారం జరిగింది. వరంగల్ బీజేపీ టిక్కెట్ కూడా అరూరికేనని సామాజిక మాధ్యమాల్లో వార్త హల్‌చల్ చేసింది. అయితే, వరంగల్ బీఆర్ఎస్ టిక్కెట్ కడియం కావ్యకు కేటాయిస్తారని ప్రచారం జరగడంతో అరూరి బీఆర్ఎస్ అధిష్ఠానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు సరైన గుర్తింపు లేదని కార్యకర్తల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ, బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో మంతనాలు జరిపి బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ సమక్షంలో బీజేపీలో చేరాల్సి ఉండగా.. బీజేపీలోని ఓ వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. ఆయన పై అనేక ఆరోపణలు ఉన్నాయని, పార్టీలో చేర్చుకోవద్దని అధిష్ఠానానికి విన్నవించింది. దీంతో పార్టీ అరూరి చేరిక బ్రేక్ వేసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధిష్ఠానం అరూరితో మంతనాలు జరిపింది. వరంగల్ బీఆర్ఎస్ టిక్కెట్ తనకే కేటాయిస్తామని హామీ మేరకు అరూరి పార్టీలోనే కొనసాగేందుకు నిశ్చయించుకున్నారు. దీంతో బీజేపీ నుంచి వరంగల్ పార్లమెంట్ బరిలో ఎవరు నిలుస్తారని ఉత్కంఠ నెలకొంది.

వరంగల్ టిక్కెట్ ఎవరికి..?

వరంగల్ పార్లమెంట్ బరిలో నిలిచేందుకు ఆశావహులు సంఖ్య భారీగానే ఉంది. ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు విశ్రాంత ఐపీఎస్ టి. కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బీజేపీ నాయకులు దుబాసి వాసుదేవ్, చీటూరి అశోక్, మాజీ మంత్రి గుండె విజయరామారావు రెడీ అవుతున్నారు. అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకుంటున్నారు. అయితే, రాష్ట్రంలో మూడు ఎస్సీ స్థానాలు ఉన్నాయి. వరంగల్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి ఎస్సీ రిజర్వ్ అయ్యాయి. అయితే, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలకు కేటాయించేందుకు అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే నాగర్ కర్నూల్ స్థానాన్ని మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేత కేటాయించారు. సిట్టింగ్ ఎంపీ రాములు కుమారుడు భరత్ కు కేటాయించారు. ఇక వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయిస్తారని ప్రచారం జరుగుతుంది. ఒక వేళ అదే జరిగితే విశ్రాంత ఐపీఎస్ కృష్ణ ప్రసాద్, దుబాసి వాసుదేవ్, గుండె విజయరామారావు పేర్లు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇందులో కృష్ణప్రసాద్ కూడా స్థానికేతరుడు కావడం ఆయన టిక్కెట్ కు అవరోధంగా మారుతున్నది. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం కూడా ఎస్సీ రిజర్వ్ కావడంతో ఇక్కడ కూడా ఆశావహులు భారీగానే ఉన్నారు. మాజీ ఎమ్మెల్యేలు బోడిగే శోభ, కాసిపేట లింగయ్య, ఆరెపల్లి మోహన్ పెద్దపల్లి టిక్కెట్ ఆశిస్తున్నారు.

ఆచీతూచి ఎంపిక..

దేశవ్యాప్తంగా బీజేపీ 400 స్థానాల్లో విజయం సాధించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నది. ఇందులో భాగంగా అభ్యర్థుల ఎంపికపై ఆచీతూచి వ్యవహరిస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ ఇప్పటికే తొమ్మిది స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. అందులో నాగర్ కర్నూల్, జహీరాబాద్ అభ్యర్థులపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమైంది. పార్టీలో పనిచేసిన వారికి కాకుండా బీఆర్ఎస్ నుంచి వచ్చిన సిట్టింగులకు టిక్కెట్ కేటాయించడంపై అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో సెకండ్ లిస్టు ఎంపికపై ఫోకస్ చేసింది. పార్టీ కోసం పనిచేసే వారికి, స్థానికులకు టిక్కెట్ కేటాయించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నది.

ఢిల్లీలో మకాం వేసిన ఆశావహులు..

రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలు ఉండగా.. ఇప్పటికే తొమ్మిది మంది లిస్టు విడుదల చేసింది. ఇంకా ఎనిమిది స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్, భువనగిరి స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో అధిష్ఠానం నిమగ్నమైంది. దీంతో ఆశావహులంతా ఢిల్లీలో మకాం వేసి టిక్కెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తమ బయోడేటాలు సమర్పించి, తాము పార్టీ బలోపేతానికి చేసిన కృషిని అధిష్ఠాన పెద్దలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. చూడాలి మరి బీజేపీ అధిష్ఠానం ఎవరిని కరుణిస్తుందో..వరంగల్ పార్లమెంటులో ఎవరికి టిక్కెట్ కేటాయిస్తుందో..

ఆర్ఐ.. మరీ ముదురు!

- ఇటీవలే బదిలీపై ఓ కొత్త మండలంలో అడుగు
- కొలువు ఒక చోట నెలవు మరో చోట
- ఎప్పుడు మండలానికి వస్తారో తెలియని పరిస్థితి
- తీరా వచ్చాక ముడుపులు ముడితేనే వెరిఫికేషన్
- డబ్బు సమర్పించిన వారికే ధృవీకరణ పత్రాలు
- భూపాలపల్లి జిల్లాలో మరికొందరు ఆర్ఐలదీ ఇదే తీరు

అక్షర దర్బార్, నిఘా విభాగం:

రెవెన్యూ శాఖలో వివిధ మండలాల్లో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు కొందరు తమ దారి రహదారి అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. అసలే వీరు స్థానికంగా ఉండటం లేదు. కొలువు ఒకచోట నెలవు మరోచోట. వరంగల్ నగరంతో పాటు ఇతర పట్టణాల నుంచి తాము పని చేసే మండలాలకు వచ్చి వచ్చి వెళ్తున్నారు. నెలవు రోజుల్లో ఎలాగూ స్థానికులకు అందుబాటులో ఉండరు. పని దినాల్లో అయినా ఆఫీస్ టైం ప్రకారం వస్తారా అంటే అదీ లేదు. ఆయా మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్ ఐ కోసం జనం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వస్తున్నారా? లేదా? అని తెలుసుకుందామని ఫోన్ కాల్ చేస్తే లిఫ్ట్ చేయరని ప్రజలు వాపోతున్నారు. తహశీల్దార్ తో పాటు ఇతర అధికారులైనా పని దినాల్లో అందుబాటులో ఉంటారు గాని ఆర్ ఐలు దొరకరు అని చెపుతున్నారు. ఆర్ ఐలు మాత్రం తాము మండలానికి వచ్చినప్పుడే ప్రజలకు సర్వీస్ ఇస్తామనే రీతిలో నడుచుకుంటున్నారు. కొందరు ఆర్ ఐలు షికారుకు వచ్చినట్లు కార్లలో వచ్చి అప్పటికే తమతో టచ్ లో ఉన్న వారి పని చేసి తిరిగి వెళుతున్నారని, తహసీల్దార్ కార్యాలయం వద్ద వేచి ఉన్న తాము చివరకు నిరాశతో ఇంటికి వెళ్లి పోవాల్సి వస్తుందని జనం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెస్తున్నారు. కొన్ని సందర్భాల్లో సమాచారం కోసం ఆర్ఐల కారు డ్రైవరుకు కాల్ చేయాల్సి వస్తుందని ఫిర్యాదు చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ వంటి జిల్లాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

ఓ కొత్త మండలంలో...

భూపాలపల్లి జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న కొందరు ఆర్ఐలు స్థానికంగా ఉండకపోవడమే కాకుండా పని దినాల్లో మండలానికి వచ్చిన రోజు ముడుపులు సమర్పించుకున్న వారికే పని చేస్తున్నారనే ఫిర్యాదులు ప్రభుత్వ నిఘా విభాగాలకు అందుతున్నాయి. భూపాలపల్లి శివారులోని ఓ మండలంలో ఆర్ఐ తీరుపై 'అక్షర దర్బార్' పత్రికలో గురువారం 'రెవెన్యూ' కలెక్షన్ శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఇదే జిల్లాలో అతని కంటే మరికొందరు ఆర్ఐలు ఇంకా దేశముదుర్లు ఉన్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. జిల్లాలో కొత్తగా ఏర్పడిన ఓ మండలానికి ఇటీవల బదిలీపై వచ్చిన ఆర్ఐ తాను ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతున్నట్లు తెలిసింది. పని దినాల్లో ఇతర ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చిపోతున్న ఆయన కోసం జనం ఎదురు చూడాల్సి వస్తుంది. ఇక్కడ తహసీల్దారుతో పాటు ఇతర అధికారులు ఆఫీస్‌లో ఉంటున్నా సదరు ఆర్ఐ కోసం ప్రజలు నిత్యం నిరీక్షిస్తున్నారు. కారు డ్రైవర్ ద్వారా అతడి లొకేషన్ తెలుసుకుంటున్నారు. తీరా వచ్చిన తర్వాత ఈ ఆర్ఐ తాను ఫిక్స్ చేసిన రేటు ప్రకారం ముడుపులు ముట్టజెప్పిన వారి పనులు మాత్రమే చేస్తున్నట్లు సమాచారం. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వెరిఫికేషన్ జరిపి నివేదిక పంపాలంటే డబ్బు ముట్టచెప్పాల్సిందేనని, లేదంటే దరఖాస్తులు రోజుల తరబడి పెండింగులో ఉంటాయని, ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ పత్రాల విషయంలో కూడా ఆయనది అంతేనని తెలిసింది. డిమాండ్ మేరకు డబ్బు ముట్టిన తర్వాతే వెరిఫికేషన్ చేసి నివేదిక ఇస్తారని, తనిఖీలు పంచనామా వంటి విషయాల్లో అధికారులే సదరు ఆర్ఐ కోసం వేచి చూడాల్సిన పరిస్థితి కొనసాగుతుందని సమాచారం. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు ఇలాంటి ఆర్ఐల పని తీరుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

లోడింగ్ అన్ లోడింగ్ యూనియన్ అధ్యక్షుడిగా విజయకుమార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ది కాకతీయ ఖని బొగ్గు లోడింగ్ అన్ లోడింగ్ టార్పలింగ్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా బౌత్ విజయ్ విజయకుమార్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సెగ్గం రాజబాబు, దుర్గం భిక్షపతి, పొలవేని రమేశ్, ఎండీ అలీ సాహెబ్, బొద్దుల రాజమౌళి, కోడెపాక కొమురయ్య, తిప్పని రవీందర్, గుమ్మడి శ్రీనివాస్, పొనగంటి కొమురయ్య, జాడి రాజయ్య ఎన్నికయ్యారు. కాగా, కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.

విజయ కుమార్ కు స్వీటు తినిపిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి మున్సిపల్

వైస్ చైర్మన్‌గా హరీష్ రెడ్డి

- ఎన్నికకు హాజరైన 14 మంది బీఆర్ఎస్, ఒక సీపీఐ కౌన్సిలర్
- గైర్హాజరైన కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు

సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గా గండ్ర హరీష్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం భూపాలపల్లి మున్సిపల్ సమావేశ మందిరంలో ఎన్నిక కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. మొత్తం 30 మంది కౌన్సిలర్లకు గానూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్, 14 మంది కౌన్సిలర్లు, సీపీఐ కౌన్సిలర్ ఒకరు, కోఆప్షన్ మెంబర్లు హాజరయ్యారు. సమావేశానికి హరీష్ రెడ్డితో పాటు మొత్తం 16 మంది హాజరయ్యారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కౌన్సిలర్లు గైర్హాజర్ అయ్యారు. దీంతో ఎన్నిక ప్రక్రియను అధికారులు నిర్వహించగా, సభ్యులంతా హరీష్ రెడ్డికి మద్దతు తెలపడంతో వైస్ చైర్మన్ గా హరీష్ రెడ్డి ఎన్నికైనట్లు ఆర్డీవో మంగీలాల్ ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకోగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. కాగా, ఇంతకు ముందు వైస్ చైర్మన్ గా కొనసాగిన కొత్త హరిబాబు తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే.

ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

ఈ కష్టకాలంలో అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా నా వెంట ఉండి, బీఆరఎస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తూ భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ పార్టీకి కానుకగా ఇచ్చిన పార్టీ కౌన్సిలర్లకు, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.

బెటాలియన్ సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ

ప్రశాంతంగా ఎన్నికల

నిర్వహణకు శ్రమిద్దాం..

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా శ్రమిద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కేంద్ర సాయుధ బలగాలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించేందుకు రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 58 వ సీఆర్పీఎఫ్ బెటాలియాన్ సిబ్బందితో గురువారం సీపీ ముచ్చటించార్చు. ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతి భద్రతలను రక్షిస్తూ ఇతర విభాగాల చెందిన అధికారులతో సమన్వయంతో పని చేయాలనీ ఆయన కేంద్ర బలగాలకు సూచించారు. కార్యక్రమం రఘునాథపల్లి ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీతో ఆర్థిక భరోసా..

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలతో పేదింట్లో ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని 69 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వం రూ.లక్షా116 చెక్కుతో పాటు తులం బంగారం అందజేస్తోందని అన్నారు. పెళ్లికి ముందే లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని అందుకు అధికారులు సహకరించాలని ఆయన కోరారు.


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ

పనులు ప్రారంభం..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ నరసింహ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జయంత్ లాల్ మాట్లాడుతూ 21వ వార్డు పరిధిలోని సుధమల్ల సమ్మయ్య వీధిలో రూ.7 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, సోదా రామకృష్ణ , ఏకు రాజు, పసుల రమేష్, మార్క రఘుపతి, బండి సదానందం, షబ్బీర్ అలీ, ఏఈ వంశీ, నాయకులు బొల్లె భిక్షపతి, సూదమల్ల రమేష్, దేవు స్వామి, శ్రీధర్ రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కమిషనర్

కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీలోకి

పలువురి చేరిక..

అక్షర దర్బార్, రేగొండ : రేగొండ మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో రేగొండ బీఆర్ఎస్ ఎంపీటీసీ మైన సుమలత భిక్షపతి, పోచంపల్లి ఎంపీటీసీ కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దమ్మన్నపేట మాజీ సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోడెం ఉమేష్ గౌడ్, రేగొండ మండల గౌడ సంఘం నాయకులు మాడగాని శంకర్, గండి శంకర్ తో సహా 50 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ఎస్ఆర్ సంపత్ రావు, మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, నాయకులు మేకల భిక్షపతి పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు పాటుపడాలి

జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మనోహర్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని వరంగల్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం గిర్నిబావి మహాత్మా జ్యోతిబాఫూలే గురుకుల పాఠశాల 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్ రీజినల్ కో-ఆర్డినేటర్ మనోహర్ రెడ్డి, సైకాలజిస్ట్, లైఫ్ స్కిల్ ట్రైనర్ ఆచార్య రవికుమార్, బిల్డింగ్ ఓనర్ బైరెడ్డి రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ హాజరై సరస్వతి, సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిబాఫూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్సీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతమైన ప్రమాణాలు సాధించేటందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం క్రీడా పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ ఉర్సుగుట్ట ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, నెక్కొండ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, నర్సంపేట ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఏటీపీ సురేష్, డిప్యూటీ వార్డెన్ సుకుమార్, ఉపాధ్యాయులు సోమారాణి, ప్రభాకర్, రాజు, సమత, శారద, కోటి, కిరణ్, రమేష్, బషీరుద్దీన్, వీరేందర్, సందీప్ కుమార్, కృష్ణమూర్తి, రమేష్, లక్ష్మణ్, సునీత, అనిత, ప్రేమలత, సతీష్, నాన్ టీచింగ్ సిబ్బంది బాల కొమురెల్లి, వెంకన్న, ఉస్మాన్, నరేష్, శేఖర్, బుచ్చయ్య, రవీందర్, రాధిక, అరుణ పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆర్సీవో మనోహర్ రెడ్డి

హన్మకొండ కలెక్టరేటులో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో రాణించిన మహిళలకు బహుమతులు అందజేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పారదర్శకంగా పనిచేద్దాం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: పార్లమెంటు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి పోలీసు అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల పకడ్బందీ నిర్వహణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీసు అధికారులకు ఒకరోజు ఎన్నికల శిక్షణా తరగతులను నిర్వహించారు. డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పోలీసులు నిష్పక్షపాతంగా పని చేయాలని, ఎవరైనా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే సాక్ష్యాలు సేకరించాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తే ప్రాంతాలపై ముందుస్తూ నజర్ పెట్టాలని సూచించారు. సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ హరి, ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

గ్రామాల అభివృద్ధే ధ్యేయం..

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం టేకుమట్ల మండలంలోని సోమనపల్లి, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, రామకృష్ణాపూర్(వీ) గ్రామాల్లో సీసీ రోడ్లు, ప్రహరీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

లారీ, బైక్ ఢీ..

కార్మికుడికి గాయాలు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియా కేటీకే-5 సమీపంలో గురువారం ద్విచక్ర వాహనాన్ని సింగరేణి లారీ ఢీకొట్టడంతో సింగరేణి కార్మికుడికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.

సమాజ నిర్మాణంలో స్త్రీ పాత్ర గొప్పది

నర్సంపేట జూనియర్ సివిల్ జడ్జి శిరీష

అక్షర దర్బార్, నర్సంపేట : ఆదర్శ సమాజ నిర్మాణంలో స్త్రీ పాత్ర ఎంతో గొప్పదని నర్సంపేట జూనియర్ సివిల్ జడ్జి శిరీష అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నర్సంపేట పట్టణంలోని బాలాజీ డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. సమాజానికి మూలం కుటుంబమని, అలాంటి కుటుంబాల్లో మహిళలు అనేక రకాలుగా బాధ్యతాయుతంగా ఉండడం గొప్ప విషయమని అన్నారు. తమ కుటుంబాలను నడిపించడంతో పాటు, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. మహిళలకు ఎలాంటి సమస్యలు వచ్చినా జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని, తాము అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బాలాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు, ఉపాధ్యాయులు బొనగాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న జడ్జీ శిరీష

కేంద్రమంత్రిని కలిసిన నేతకాని సంఘం జాతీయ అధ్యక్షుడు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అతువాలేను గురువారం ఢిల్లీలో నేతకాని మహార్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షుడు గోమాస శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. కుల ధ్రువీకరణ పత్రాల్లో నేతకానికి బదులు నేత్కని అని ఇస్తున్నారని దీనిని సరిచేయాలని కోరుతూ కేంద్రమంత్రికి విన్నవించారు. ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

ఆస్పత్రులు, మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్ స్పెక్టర్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పలు ఆస్పత్రులు, మెడికల్ దుఖానాల్లో గురువారం డ్రగ్స్ ఇన్ స్పెక్టర్ కిరణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. మెడికల్ షాపుల్లో స్టాకును పరిశీలించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి..

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వార్ధ రాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లిన వారితో పార్టీకి నష్టం లేదని అన్నారు. పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దని, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. కాంగ్రె ప్రభుత్వం ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అబద్దాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ శివరాత్రి శుభాకాంక్షలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లా ప్రజలకు కలెక్టర్ భవేష్ మిశ్రా మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. శివాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి పండుగను జరుపుకుంటారని, జాగారం చేస్తారని చెప్పారు. పరమ శివుడి ఆశీస్సులతో జిల్లా అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

మానుకోటలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్సీ, కలెక్టర్

అక్షర దర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మహిళ శిశు సంక్షేమ శాఖ ఘనంగా నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సీడబ్ల్యూసీ చైర్మన్ నాగవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాలోతు కవిత జిల్లాలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రతిచోట స్వేచ్చ, సమానత్వం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు యజమాన్యాలు కృషి చేయాలని అన్నారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, మరింత శ్రమించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. అనంతరం వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామ్మోహన్ రెడ్డి, జెడ్పీ సీఈవో రమాదేవి, డీడబ్ల్యూవో వరలక్ష్మి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు